# జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడి బాధాకరం..

➤ పోలీసులు ఇలాంటి ఆగడాలను అరికట్టాలి..

➤ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మీడియా స్వేచ్ఛను హరించేలా..ప్రజాస్వామ్య విలువలను దిగజార్చేలా కొందరు దిగజారడం సరైనది కాదని,కొందరు మీడియాకు స్వేచ లేకుండా చేస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు.షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపీ) వాహనంపై దాడి జరిగిన నేపథ్యంలో మంగళవారం ఆయన కెపి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,తెల్లవారి బానిసత్వం వద్దని స్వరాజ్యం తెచ్చుకున్నాక మనిషి పట్ల మనిషికి గౌరవం ఉండేదని,తప్పు చేయకూడదు అనే భయం ఉండేదని రాష్ట్రం కలిసి ఉన్నప్పుడు కూడా ఎంతో కొంత ఇలాంటి పరిస్థితి ఉందని అన్నారు.కానీ




తెలంగాణ తెచ్చుకున్నాక స్వరాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరగడం దురదృష్టకరమన్నారు. రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం తపించడం, పత్రికలలో,టీవీలలో కనిపించడం కాకుండా ఆయా సంస్థల పరిరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. అలాగే దూకుడుగా ముందుకు వెళ్లే నేతలను, కార్యకర్తలను క్రమశిక్షణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మధ్యకాలంలో ఏబీఎన్,మహా టీవీ, హెచ్ఎంటీవీ కి సంబంధించిన వ్యక్తుల మీద దాడులు జరిగాయని,క్యూ న్యూస్ తీన్మార్ మల్లన్న కార్యాలయం పైన కూడా దాడి జరగడం దురదృష్టం కాగా తాజాగా ఇక్కడ జర్నలిస్టు కేపీ వాహనాన్ని ధ్వంసం చేయడం జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నిదర్శనం అన్నారు.ధైర్యం ఉంటే ముందుకు వచ్చి కొట్లాడాలి తప్ప వాహనాలను, వస్తువులను, ఆస్తులను ధ్వంసం చేయడం సరైన చర్య కాదన్నారు.పోలీసులు కేవలం గణేష్ చవితి, రంజాన్ లాంటి సందర్భాలలో వచ్చి శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి చేయి దులుపుపోకుండా తరచూ జనాలలో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేయాలన్నారు. నేరాలను నిరోధించేందుకు కేవలం సీసీ కెమెరాలు పైన మాత్రమే ఆధారపడడం సరికాదన్నారు. పోలీసులు ఇలాంటి వాటిపై కఠిన చర్యలు చేపట్టి మీడియాకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మోహన్ రెడ్డి,ఖాదర్ గోరి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.